క్లుప్తంగా

ఐదోతరగతికి దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్‌రూరల్: ఐదోతరగతి కోసం 2024–25 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో చేరేందుకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి పేర్కొన్నారు. దీనికి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆధార్ కార్డు, బోనఫైడ్‌తో పాటు రూ.100లు చెల్లించి జనవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రజా పాలనపై నేడు సమీక్ష

శంకర్‌పల్లి: ప్రజా పాలనపై శంకర్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా పాలనపై గ్రామాల్లో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు సంక్షేమ పథకాలపై చర్చ జరగడమే కాకుండా అర్హులను గుర్తిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని 12గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు పక్కనే చెత్త.. ఇలా అయితే ఎలా ?

పట్టించుకోని అధికారులు



పేరుకుపోయిన చెత్త

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్ నుంచి సాహెబ్‌నగర్‌కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్త వేస్తుండటంతో ఆ ప్రాంతమంతా డంపింగ్ యార్డ్‌లా మారింది. చుట్టూ పక్కల ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పెడ చెవిన పెడుతున్నారు. యథేచ్ఛగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారకులవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రేపు నూతన ఆలయాలకు భూమిపూజ

కొత్తూరు: కొత్తూరు పట్టణంలో గురువారం గ్రామ దేవతల నూతన ఆలయాల నిర్మాణానికి భూమిపూజ చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆలయాలను తొలగించి భక్తులు, దాతల సహకారంతో కొత్తగా ఆలయాలను పునర్‌నిర్మించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండలంలోని చౌదర్‌పల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బాలమైసయ్య తల్లి కాలె జంగమ్మ (90) మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డిలు చౌదర్‌పల్లికి వెళ్లి బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. జంగమ్మ మృతి పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం వ్యక్తిగతంగా భగ్‌వాన్‌రెడ్డి రూ. 10,000, ప్రభాకర్‌రెడ్డి రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారిని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ కార్యదర్శి అంజయ్య గుప్తా, రవీందర్‌యాదవ్, డిగ్రీ కృష్ణ, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి , అజీం, నరేందర్, రవి, భూపాల్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి మునలయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి చీమల ముసలయ్య, అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆదిబట్ల మున్సిపాలిటీ ఎంపీపటేల్‌గూడలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులకు సభ్యత్వాలను అందజేశారు. ముఖ్యఅతిథులుగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. అసైన్డ్ భూములకు కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు తులసిగారి నర్సింహ, పటేల్‌గూడ అధ్యక్షుడు శ్రీశైలం పాల్గొన్నారు.



రైతులకు సభ్యత్వాలు అందజేస్తున్న నేతలు

పేదోడి సొంతింటి కల నెరవేరేనా..?

- డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి అర్హుల ఎదురుచూపు
- పూర్తయిన గృహసముదాయాలను త్వరగా ఇవ్వాలి
- అజీజ్‌నగర్ లబ్ధిదారుల వేడుకోలు



మొయినాబాద్‌రూరల్: నియోజకవర్గంలో పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో లబ్ధి దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇండ్లు పూర్తయినప్పటికీ వాటిని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నేటికి అర్హులైన వారికి పంపిణీ చేయలేదు. గత ప్రభుత్వంలో పేదోడికి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అప్పటి సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా పూర్తయిన ఇండ్లను మండలంలో ఏ ఒక్కరికి పంపిణీ చేయలేదు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్లు 40 నిర్మించారు. ఈ ఇళ్లను అజీజ్‌నగర్ రెవెన్యూ పరిధిలోని పోలీస్ అకాడామీ సమీపంలో పాత అజీజ్‌నగర్ చౌరస్తాలో మూడు బ్లాక్‌లో పూర్తి చేశారు. అప్పట్లో ఇళ్ల పంపిణీ కోసం దరఖాస్తులను స్వీకరించారు. కేవలం అజీజ్‌నగర్ గ్రామస్తులకే ఇవ్వాలని లబ్ధిదారులు కోరడంతో 40 ఇళ్లకు 872 వచ్చాయి. అప్పటి రెవెన్యూ, పంచాయతీ అధికారులు గ్రామంలో అర్హులైన వారిని గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి పరిశీలించారు. అందులో 94 మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. 40 ఇళ్లకు గాను 94మంది అర్హులు ఉండగా ప్రజాప్రతినిధులు, అర్హుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించి 40 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసి ఆరు నెలలు పూర్తవుతున్నా నేటికి ఏ ఒక్కరికీ ఇల్లు ఇవ్వలేదు. దీంతో లబ్ధిదారులు పేదోడి సొంతింటి కల కలగానే మిగులుతుందోనని వారు బాధాపడుతున్నారు. అధికారులు సత్వరమే స్పందించి లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ చేయాలని వారు మొరపెట్టుకుంటున్నారు.

త్వరగా ఇవ్వాలి



మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో పేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను త్వరగా ఇవ్వాలి. గత పది సంవత్సరాల నుంచి సొంతింటి కోసం ఎదురు చూస్తున్నాం. ఇళ్లు బాగానే నిర్మించారు. కానీ పంపిణీ మాత్రం చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయాలి.

–ప్రసన్న రాజేశ్వర్, అజీజ్‌నగర్

ఎదురు చూస్తున్నాం



గత ప్రభుత్వం పేదల కోసం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో 2018లో అజీజ్‌నగర్‌లో 40ఇండ్లకు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు పూర్తయినా నేటికి ఇళ్ల పంపిణీ జరగలేదు. ఇప్పటికైనా ఇళ్ల పంపిణీ చేయాలని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాం.

–సుజాత, లబ్ధిదారు, అజీజ్‌నగర్

అనుమతులు రాగానే..



మండల పరిధిలోని అజీజ్‌నగర్‌లో నిర్మించిన ఇండ్లకు ప్రభుత్వ అనుమతులు రాగానే వాటిని పంపిణీ చేస్తాం. ప్రభుత్వ ఆదేశాలకోసమే ఎదురు చూస్తున్నాం.

–గౌతమ్‌కుమార్, మొయినాబాద్, తహసీల్దార్

సిద్ధంగా ఉన్నాయి



గత ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లు అజీజ్‌నగర్ సమీపంలో అర్హులకు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. గ్రామంలో అర్హులను ఎంపిక చేసి నివేదికలు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రభుత్వం ఆదేశించిన వెంటనే అర్హులకు ఇళ్ల పంపిణీ చేస్తాం.

–విజయ్‌కుమార్, డిప్యూటీ డీఈ, మొయినాబాద్

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి



కేలండర్ ఆవిష్కరిస్తున్న చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి సేవా సమితి భవనంలో సంఘం అధ్యక్షుడు కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినికి రూ.20వేలు, సంఘం తరపున రూ.10వేలు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అక్షింతలు పంపిణీ



శ్రీ సీతారామ చంద్రస్వామి పూజలో పాల్గొన్న భాస్కరయోగి

షాబాద్: అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికీ అక్షింతల పంపిణీ చేస్తున్నట్లు జాతీయ సాహితీ సమితి సంయుక్త కార్యదర్శి డాక్టర్ భాస్కరయోగి పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామాల్లో వితరణ చేపట్టారు. శ్రీరామ నామ సంకీర్తనలు చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయోధ్యలో ఆలయ నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. అక్షింతల ఊరేగింపు దేశ వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు గడపగడపకూ అయోధ్య పూజిత అక్షింతల వితరణ ఉంటుందన్నారు. అయోధ్యలో నిర్మితమవుతున్న శ్రీరామ ము డి ఆలయ ప్రాణప్రతిష్ఠ సమయంలో వేసిన అక్షింతలను దేశ వ్యాప్తంగా హిందువుల గృహాలకు చేర్చాలని శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త పాండురంగారెడ్డి, ఉపసర్పంచ్ సందీప్, ఆర్ఎస్ఎస్ నాయకులు బోజిరెడ్డి, మల్లేశ్, దండు రాహుల్‌గుప్తా, కిరణ్, రాములు, కూతురు మహేందర్, రవీందర్‌రెడ్డి, మాణెయ్య, గడ్డం చంద్రయ్య, గౌరీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగ మంచు



నాలుగు రోజులుగా అమ్డాపూర్ గ్రామంలో ఉదయం పూట మంచు విపరీతంగా కురుస్తుంది. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఉదయం 4గంటల నుంచి 10 గంటల వరకు మంచు ప్రభావం కనిపిస్తుంది. దీంతో చలి తీవ్రత పెరిగిపోయి ఉదయం 9 అయినా కూడా ప్రజలు ఇళ్లల్లోంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఉద్యోగులు, రైతులు, కూలీలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై వాహనాదారులు లైట్లు వెలిగించి వెళ్తున్నా రోడ్డు మాత్రం కనిపించకుండా మంచు కురుస్తుంది. దీంతో గ్రామ ప్రజలకు మంచుతో ఇబ్బందులు తప్పడం లేదు.

– మొయినాబాద్ రూరల్

వర్క్‌షాప్‌ల నిర్వహణతో నైపుణ్యం పెరుగుతుంది

కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ



వర్క్‌షాప్‌లో పాల్గొన్న పలు కళాశాలల విద్యార్థులు

మొయినాబాద్ రూరల్: వర్క్‌షాప్‌ల నిర్వహణతో విద్యార్థులకు ఎంతో నైపుణ్యం పెంపొందుతుందని కేఎల్ డీమ్డ్‌టూబీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను కేఫ్ కోమెరిన్ ట్రస్ట్ భాగస్వామ్యంతో కేఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వర్క్‌షాప్ వల్ల పండితులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు వారి అనుభవాలు, అభివృద్ధికి దోహదపడే అంశాలు వివరిస్తారన్నారు. ఇవి విద్యార్థుల అభివృద్ధికి, కృత్రిమ మేధస్సు పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. డాక్టర్ ఏ.రామకృష్ణ, డాక్టర్ మహ్మద్ ఓబైద్, డాక్టర్ ఆలీసోరాయి అజర్, యూనైటెడ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టర్ ప్రాదాన్ ఫెరాజ్, ప్రొఫెసర్ డాక్టర్ ఇప్పు సల్క్ క్రిస్టల్ నాథన్, ప్రొఫెసర్ సుకెన్డే, డాక్టర్ రామకృష్ణ, క్యాంపెస్ కన్వీనర్ సుబాగోరా పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకే యజ్ఞం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

కొందుర్గు: సమాజ శ్రేయస్సుకే యజ్ఞం చేస్తారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్‌లో వారం రోజులుగా కొసాగుతున్న 108 యజ్ఞకుండాత్మక గాయత్రీ మహాయజ్ఞానికి మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు సమాజ హితం కోసం యజ్ఞ, యాగాలు చేసేవారన్నారు. చరిత్రలో కూడా ఈ విషయం గురించి పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో వేదగిరి సంస్థాపకాచార్య మర్రి కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ నాయకుడు కావలి రాజు, శ్యామ్‌సుందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

దత్తాత్రేయ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల/మొయినాబాద్ రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి గుల్బర్గలో గానుగాపూర్‌లోని దత్తాత్రేయ ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిభావంతోనే ముక్తి లభిస్తుందన్నారు. ప్రవీణ్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవీందర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: పెద్దమంగళారంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామిని పల్లకీలో ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే ఆనందం

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రత్నం

మొయినాబాద్: ప్రజలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో సర్పంచ్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజా సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. చలికాలంలో వృద్ధులకు, పేద మహిళలకు దుప్పట్లు అందజేయడం అభినందనీయమన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ శిరీష శివశంకర్, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా కుమ్మరి రమేశ్



కుమ్మరి రమేశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న మహేశ్వరరెడ్డి

మొయినాబాద్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మొయినాబాద్‌కు చెందిన కుమ్మరి రమేశ్ నియమితులయ్యారు. మంగళవారం ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి యాలాల మహేశ్వరరెడ్డి రమేశ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం



పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని శివ మారుతీ గీతా అయ్యప్ప మందిరంలో మంగళవారం పట్టణానికి చెందిన జీటీ సంతోశ్, శ్యామల దంపతులు అయ్యప్పస్వాములకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి శరణుఘోష, కీర్తనలు, భజనలతో దేవాలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో జీటీ శ్రీనివాస్, హరిరాములు, మోహన్, అందెరాజు, నర్సింలు, రఘు, రాజు, చంద్రశేఖర్, మోములబసప్ప, అగ్గనూరివిశ్వం, ప్రతాప్‌రెడ్డి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు



చేవెళ్లలో మాట్లాడుతున్న జంగయ్య



మొయినాబాద్‌లో జెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు



కొందుర్గులో సీపీఐ జెండా ఎగురవేసిన బుద్దుల జంగయ్య

చేవెళ్ల: దోపిడీ నుంచి శ్రామిక వర్గం విముక్తి పొందే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో మంగళవారం సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. రామస్వామి మాట్లాడుతూ గత పాలకులు పేదలపైన అనేక రకాల పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బి. సుభాన్‌రెడ్డి, ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బీకేఎంయూ అధ్యక్షుడు జె. అంజయ్య, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ మక్బూల్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: భారతదేశంలో దోపిడీ లేని సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యమని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, సహాయ కార్యదర్శి రుక్కయ్య, నాగర్‌కుంట ఉపసర్పంచ్ రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్, మండల కార్యదర్శి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: ప్రజా సమస్యపై ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల కార్యదర్శి శ్రీనివాస్, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్, కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని కె రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు లింగం పేర్కొన్నారు. మండల కార్యదర్శి సుధీర్, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, అంజయ్య, రామస్వామి, తదితరలు పాల్గొన్నారు.